RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 336 | బుధవారం 18 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00





# తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం

- ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి'
- 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి.
- ఈ ప్రభుత్వం పేదల కోసమే
- కేటీఆర్‌కు కోమటిరెడ్డి కౌంటర్

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు( కొనసాగుతున్నాయి. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'పెన్షన్ పెంచనందుకు ధన్యవాదాలు చెప్పాలా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు ధన్యవాదాలు చెప్పాలా.. ఉద్యోగులను మోసం చేసినందుకు ధన్యవాదాలు చెప్పాలా. ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి' అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రులు కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

వార్త 2లో



## భారత్ జోక్యం చేసుకుంటే పరిస్థితులు సద్దుమణుగుతాయి

అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంలో తన అధికారిక పర్యటన (మార్చి 4 నుంచి 7) ముగించుకుని తిరిగి వెళ్లిన అలెగ్జాండర్ స్టబ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు.

వార్త 2లో



## పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం ఉండాలి..

### కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది.

వార్త 2లో



## మాకు ఎవరితోనూ అవసరం లేదు.. ట్రంప్ ఫైర్

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయ ంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.

వార్త 2లో

## అన్నీ అబద్ధపు ప్రచారాలే..

### కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్




మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు( చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులైనా, బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ కేటీఆర్‌కు మంత్రి చురకలంటించారు.

వార్త 2లో

## కాలమే సమాధానం చెబుతుంది..

### టీవీకే పార్టీ నేత వ్యాఖ్యలపై రజనీకాంత్ ఫైర్



**చెన్నై:**

నటుడు విజయ్ పార్టీకి చెందిన నాయకుడు ఆధవ్ అర్జున్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సూపర్ స్టార్ రజనీకాంత్ స్పందించారు.ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా లెటర్ విడుదల చేశారు. కాలం మాట్లాడకపోవచ్చు, కానీ చివరికి అదే సమాధానం ఇస్తుంది అని పేర్కొన్నారు. తనకు మద్దతుగా నిలిచి, టివికె నేత వ్యాఖ్యలను ఖండించిన రాజకీయ నాయకులకు, ప్రముఖులకు, మీడియా ప్రతినిధులకు రజనీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, టివికె నాయకుడు అర్జున్ మాట్లాడుతూ.. రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడానికి ప్రయత్నించినప్పుడు ఐవీఖ పార్టీ ఆయన్ను బెదిరించిందని.. అందుకే ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. అర్జున్ వ్యాఖ్యలపై రజనీ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలనిరజనీకాంత్ అభిమాన సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## 8 మంది ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేత

**న్యూఢిల్లీ:**

లోక్‌సభ నుంచి సస్పెండయిన 8 మంది విపక్ష ఎంపిలపై స్పీకర్ సస్పెన్షన్ ఎత్తివేశారు. దీంతో మంగళవారం సస్పెండ్ అయిన 8 మంది ఎంపీలు ఇవాళ సభా కార్యక్రమాలకు హాజరయ్యారు. సస్పెండైన వారిలో ఏడుగురు కాంగ్రెస్ ఎంపిలు, ఒక సిపిఎం సభ్యుడు ఉన్నారు. బడ్జెట్ తొలి దఫా సమావేశాల్లో సభలో అభ్యంతరకరంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై తెలంగాణ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సహా 8 మందిపై ఈ సమావేశాలు ముగిసే వరకు అంటే ఏప్రిల్ 2వరకు సభాపతి సస్పెన్షన్ వేటు వేశారు. కొద్ది రోజులుగా వారిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్‌ను విపక్షాలు విజ్ఞప్తి చేస్తూ వస్తున్నాయి. ఈ క్రమంలో స్పీకర్.. వారిపై సస్పెన్షన్ ఎత్తివేశారు.



2

## బీజేపీ కార్యకర్తలపై దాడి.. సీఎం స్పందించాల్సిందే: రాంచందర్‌రావు

## జగ్గారెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా చేయాలి: కోమటిరెడ్డి

హైదరాబాద్: ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో కోమటి రెడ్డి చిట్ చాట్ చేశారు. జగ్గారెడ్డి మరో పిజెఆర్.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని కొనియాడారు. జగ్గారెడ్డి పిసిసి చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు వస్తాయని



తెలియజేశారు. హామ్ రోడ్ల టెండర్లు ఇంకా ఖరారు కాలేదని, కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఎలా అంటారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు రికార్డుగా మాట్లాడితే అన్నింటికీ జవాబు చెప్తానని, కమీషన్ల కోసమే కాళేశ్వరంలో నాసిరకమైన మోటార్లు ఉపయోగిస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

2



## తెలంగాణ అసెంబ్లీ రేపటికి వాయిదా..

తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడింది. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మంగళవారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం, చర్చలు జరిగాయి.

# తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం

## భారత్ జోక్యం చేసుకుంటే పరిస్థితులు సద్దుమణుగుతాయి

### ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంలో తన అధికారిక పర్యటన (మార్చి 4 నుంచి 7) ముగించుకుని తిరిగి వెళ్లిన అలెగ్జాండర్ స్టబ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. మధ్యప్రాచ్యంలో 18 రోజుల సంఘర్షణ ప్రపంచ విపత్తుగా మారకుండా నిరోధించడం కోసం భారత్ తన ప్రత్యేక స్థానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి మధ్యవర్తిత్వం చేయడంలో భారతదేశం సహాయపడగలదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభిప్రాయపడ్డారు. 'మనందరికీ కాల్పుల విరమణ అవసరం. భారత్ నిజంగా ఇందులో జోక్యం చేసుకోగలదా అని నేను ఆలోచిస్తున్నాను. పరిస్థితులను చక్కదిద్దడానికి విదేశాంగ మంత్రి జైశంకర్ కాల్పుల విరమణకు పిలుపునివ్వడం మనం చూశాం' అని స్టబ్ అన్నారు. భారత్‌కు అటు అమెరికా, ఇజ్రాయెల్‌తోనూ, మరోవైపు ఇరాన్‌తోనూ స్నేహ సంబంధాలున్నాయని గుర్తు చేశారు. ఇరు పక్షాలు న్యూఢిల్లీ పట్ల నమ్మకంగా ఉంటాయని అన్నారు .కాగా, ఈ సమస్య నుంచి ప్రపంచాన్ని భారత్ మాత్రమే కాపాడగలదని అమెరికాకు చెందిన అనుభవజ్ఞుడైన వ్యూహకర్త, విశ్రాంత యూఎస్ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ కూడా అభిప్రాయపడ్డారు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడటానికి భారతదేశం వైపు చూడాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బహిరంగంగా సలహా ఇచ్చారు. అమెరికా క్షిపణి నిల్వలు తరిగిపోతున్నాయని, మరోవైపు చమురు సంక్షోభం పెరుగుతోందని, వీటిని నివారించడానికి దౌత్యపరమైన నిష్క్రమణే ఏకైక మార్గమని మాక్‌గ్రెగర్ హెచ్చరించారు. 'యుద్ధం ఆగాలంటే.. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీకి ఫోన్ చేయాలి' అని సూచించారు.

## పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం ఉండాలి..

### కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్–2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

## ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి' 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. ఈ ప్రభుత్వం పేదల కోసమే కేటీఆర్‌కు కోమటిరెడ్డి కౌంటర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు( కొనసాగుతున్నాయి. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'పెన్షన్ పెంచనందుకు ధన్యవాదాలు చెప్పాలా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు ధన్యవాదాలు చెప్పాలా.. ఉద్యోగులను మోసం చేసినందుకు ధన్యవాదాలు చెప్పాలా. ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి' అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రులు కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

### కేటీఆర్‌కు కోమటిరెడ్డి కౌంటర్

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. యంగ్ ఇండియా స్కూల్ కట్టినందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి' అని అన్నారు. కేటీఆర్ ఓపికగా ఉండాలని మంత్రి హితవుపలికారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని.. వాటికి తాము వడ్డీ కడుతున్నామని.. అందుకు ధన్యవాదాలు చెప్పాలంటూ కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీటైన జవాబిచ్చారు.



### కేటీఆర్‌పై డిప్యూటీ సీఎం ఫైర్

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్టుగా పాలన: కేటీఆర్

సీఎం తొలి సంతకం పెట్టిన ఫైలుకే దిక్కులేదని, ఇంకా ఈ ప్రభుత్వం మాటలు ఎవరు నమ్ముతారని కేటీఆర్ విమర్శించారు. 'మహాలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండున్నర లక్షలు ఇస్తామన్నారు.. ఇచ్చారా' అని ప్రశ్నించారు. ఈ రెండున్నర సంవత్సరాలు ప్రజలకు పరిహాస నామ సంవత్సరంగానే మిగిలిందని ఎద్దేవా చేశారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్లుగా రెండేళ్ల పాలన సాగిందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు కోటీ 85 లక్షల దరఖాస్తులు పెట్టుకున్నారని.. ఎక్కడికి పోయాయి ఆ దరఖాస్తులు అని ప్రశ్నిస్తూ.. గల్లంతయ్యాయా అంటూ కేటీఆర్ నిలదీశారు. టీ 20 మాదిరిగా 420 పోటీలు పెడితే ఈ ప్రభుత్వమే గెలుస్తుందంటూ మాజీ మంత్రి సెటైర్ విసిరారు. సీఎం తీరు ఎన్నికల ముందు దానకర్ణ.. ఆ తర్వాత కుంభకర్ణలా మారిందన్నారు. అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటోందని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

**కేటీఆర్‌ది ఊకదంపుడు ఉపన్యాసం: మంత్రి శ్రీధర్ బాబు**

ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఫ్లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

### ఢిల్లీకి వెళ్తే నిధుల తెస్తారనుకున్నాం: కేటీఆర్

మంత్రి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. 'మీరు ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా మాకు అభ్యంతరం లేదు. మీరు ఢిల్లీకి పోతే నిధులు తెస్తారని అనుకున్నాం. కానీ మీరు ఢిల్లీకి వెళ్లి నిధులు ఇచ్చేసి వస్తున్నారు. రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎక్స్‌పోర్ట్స్ అని మంత్రి బయట చెప్పారు. కానీ గవర్నర్ ప్రసంగంలో రూ.7 వేల కోట్లు తగ్గాయని చెప్పారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## మాకు ఎవరితోనూ అవసరం లేదు.. ట్రంప్ ఫైర్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసర మూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు.

## అన్నీ అబద్ధపు ప్రచారాలే..

### కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

హైదరాబాద్,

మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు( చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులైనా, బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ కేటీఆర్‌కు మంత్రి చురకలంటించారు. ఫ్రీ బస్‌పై కేటీఆర్ సెటైర్లు, తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు, ఎగతాళి మాటలు బంద్ చేయాలన్నారు. పదేళ్ళు మంత్రిగా మహిళల కోసం కేటీఆర్ ఏం చేశారని సీతక్క ప్రశ్నించారు. శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తున్నామని మంత్రి వివరించారు. మహిళలకు చెందిన అభయ హస్తం డబ్బులను కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలపై రూ.3000 కోట్ల భారం పెట్టిపోయిందన్నారు. కేటీఆర్ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**అందులో బీఆర్ఎస్‌ను మించిన వారు లేరు: శ్రీధర్ బాబు**

మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ కార్యకర్తలపై దాడి.. సీఎం స్పందించాల్సిందే: రాంచందర్‌రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం (ప్రతినిధి)

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఈరోజు(మంగళవారం) కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై డీజీపీకి వినతిపత్రం అందజేశారు రాంచందర్‌రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఓటింగ్ శాతం వచ్చిందని.. దాన్ని జీర్ణించుకోలేక కక్షపూరితంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా బీజేపీ కార్యకర్తలు పోటీ చేసినందుకు వారిపై దాడులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. గతంలో నల్గొండలో బీజేపీ కార్యకర్తపై జిల్లా ఎస్పీ చేయి చేసుకున్నారని.. నిన్న(సోమవారం) పరిగి పోలీస్ స్టేషన్‌లో సీఐ మరో కార్యకర్తపై దాడి చేశారని చెప్పారు. హోం శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పందించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ మొత్తం కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో డీజీపీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డీజీపీ సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్చరించారు.

## తెలంగాణ అసెంబ్లీ రేపటికి వాయిదా..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడింది. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మంగళవారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం, చర్చలు జరిగాయి. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప మాటల యుద్ధం చోటుచేసుకుంది. అనంతరం రేపటికి అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడ్డాయి. సోమవారం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులనుద్దేశించి చేసిన ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. రాష్ట్ర కౌన్సిల్, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. ఈనెల 20న రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.



## నాకు నయనతార కావాలన్న కలను నెరవేరుస్తారా?:

### అన్నాడీఎంకే ఎంపీ వ్యాఖ్యలు వివాదాస్పదం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాజకీయ నిరసనల సందర్భంగా ప్రముఖ సినీ నటి నయనతారను ఉద్దేశించి అన్నాడీఎంకే ఎంపీ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో వివాదాస్పదమయ్యాయి. మహిళల భద్రత కోసం మంగళవారం విల్లుపురంలో ఎన్డీయే కూటమి నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నాడీఎంకే రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు వివాదాస్పదమయ్యాయి. ఇటీవల ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, మీ కలలను మాకు చెప్పండి, వాటిని నెరవేర్చడానికి మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ వ్యాఖ్యలను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ, అబ్దుల్ కలాం మనల్ని కలలు కనమన్నారని, అయితే మన కలలను తమతో పంచుకోవాలని ముఖ్యమంత్రి చెబుతున్నారని అన్నారు. మన కలలను ఆయనతో పంచుకుంటే నెరవేర్చుతారా అని ప్రశ్నించారు. "నాకు నయనతార కావాలని అడిగితే ఆయన నెరవేరుస్తారా? ఆమెను పెళ్లి చేసుకోవాలనే కల ఎవరికైనా ఉంటే తీరుస్తారా?" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మా విధానాలను విమర్శించవచ్చని, కానీ మహిళల గురించి అనుచితంగా మాట్లాడవద్దని డీఎంకే పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నయనతారను అవమానించడం ద్వారా మహిళలందరినీ అవమానించినట్లే పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ ఆమోదించరని స్పష్టం చేసింది.

## ఏపీలో గ్యాస్ కొరత లేదు, ప్రజలు ఆందోళన చెందవద్దు: సీఎం చంద్రబాబు

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో, రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు, సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గ్యాస్ కొరతపై ఊహాగానాలు వస్తుండడం పట్ల ఆయన అధికారులతో చర్చించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని, మరో 15 రోజులకు సరిపడా గ్యాస్ అందుబాటులో ఉందని సీఎం వెల్లడించారు. అమరావతిలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ కొరత రాకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతున్నప్పటికీ, రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇండక్షన్ స్టవ్‌ల ఉత్పత్తి, పంపిణీని పెంచి వాటి లభ్యతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదే సమయంలో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరించి, కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్‌లైన్ ద్వారా ఇళ్లకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గృహ వినియోగానికి గ్యాస్ కొరత లేదని, సరఫరా సజావుగా సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి









**అన్వేషనేత్రం ప్రతినిధి**

నల్గొండలోని క్లాక్ టవర్ సెంటర్ మదీనా మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు
శ్రీ కేతావత్ శంకర్ నాయక్ గారు టీపీసీసీ ఆదివాసీ చైర్మన్‌డఎమ్మెల్సీ
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కేంద్రంలోని బిజెపి కులమాతాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుందిసంవత్సరానికి 2 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసిందిమైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందిఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాంవైయస్సార్ హయాంలోనే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందినల్లగొండ పట్టణంలో గత 30 సంవత్సరాల నుంచి హిందూ ముస్లింలంతా కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పండుగలు జరుపుకుంటున్నారురాబోయే మూడు సంవత్సరాలలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తాంరంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందిముస్లింలంతా రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానుఈ సందర్భంగా వారందరికీ జిల్లా కలెక్టర్.జిల్లా మైయర్,గుమ్మాల మోహన్ రెడ్డి,కార్పొరేటర్స్ కాంగ్రెస్ నాయకులు కలిసి రంజాన్ శుభాకాంక్షలు




## ఇవి కదా నాయకత్వ లక్షణాలు,...



ప్రతిక్షణం ప్రజా శ్రేయస్కే తపించే ప్రజా నాయకుడే ఎంపీ కిరణన్న

డెమోక్రటిక్ నాయకుడు ఎంపీ కిరణన్న,??
ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకత్వం వహించే వ్యక్తి మీరు,
ప్రజ క్షేమాన్ని మీ లక్ష్యంగా ఏర్పరచుకొని,
ప్రజా అభివృద్ధికై నిరంతర కృషి చేసే ప్రజా సేవకులు మీరు,
నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజా భాగస్వామ్యాన్ని కోరుకునే హృదయాతి నేత,
ప్రతిక్షణం ప్రజా శ్రేయస్కే తప్పించే మీ తత్వం స్ఫూర్తిదాయకం,
ఎంపి కిరణన్న,

# కటక్ ఆస్పత్రిలో దారుణం

### ఐసియులో చెలరేగిన మంటలు

### పదిమంది రోగుల దుర్మరణం

**భువనేశ్వర్,**

ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

### పీక్ష హాలులో పాము ప్రత్యక్షం

### కంగారుతో విద్యార్థుల పరుగు

కడప,
కడప జిల్లా బి.కోడూరులోని పదో తరగతి పరీక్ష కేంద్రంలోకి పాము రావడం కలకలం రేపింది. పామును చూసిన విద్యార్థులు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. వెంటనే అక్కడి సిబ్బంది పామును చంపి బయటపడేయడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉదయమే పరీక్షకు హాజరైన విద్యార్థులు తమకు కేటాయించిన రూమ్‌లోకి ఎంటర్ అయ్యారు. అక్కడ లోపల ఉన్న పామును చూసి అరుస్తూ విద్యార్థులు బయటకు పరుగులు తీసారు. విషయం తెలిసిన అధికారులు వెంటనే పామును పట్టుకునే ప్రయత్నం చేశారు. పామును పట్టుకుని తరలించడంతో ఊపిరి పీల్చుకున్నారు. చివరకు ప్రశాంతంగా పరీక్షహాల్లోకి ఎంటర్ అయ్యారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్

**అమరావతి,**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

అనకాపల్లి, మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అనిత మాట్లాడుతూ.. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు.

# హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

### ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా

### సంయమనం పాటించాలన్న జపాన్

**న్యూఢిల్లీ,**

హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

### తైవాన్ దిశగా యుద్దనౌకలు, విమానాల మోహరింపు


**తైపీ,**

గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన ముడి చమురు ధరలు

**న్యూఢిల్లీ,**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇంధన రవాణా భద్రతను కాపాడేందుకు ప్రపంచ దేశాలు కలసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలతో చర్చలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఏకపక్ష తొలగింపులు!



బీహార్‌లో వివాదాస్పదమైన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(సర్)ను పూర్తి చేసిన ఎన్నికల సంఘం 47 లక్షల మందిని తొలగించి తుది ఓటరు జాబితాను ప్రకటించడం దారుణం. ఆరు శాతం ఓటర్లను తొలగించడం అసాధారణమే! అది కూడా సర్‌కు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ పార్టీల నాయకత్వంలో ప్రజా నిరసనలు, సుప్రీంకోర్టులో కేసు నడిచి ఎన్నికల సంఘానికి ధర్మాసనం కొన్నిసార్లు మొట్టికాయలు వేసిన తరువాత కూడా ఈ స్థాయిలో తొలగింపులంటే ప్రజాగ్రహం, కోర్టు చీవాట్లు లేకపోతే ఇసి ఇంకెన్ని లక్షల మంది ఓటర్లను తొలగించేదో కదా! సర్ ప్రక్రియకు ముందు బీహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించి 7.24 కోట్లతో ముసాయిదా ప్రకటించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారిని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను నవీకరించినట్టు ఇసి తెలిపింది. సర్ ప్రక్రియలో కొత్త ఓటర్ల పేర్లను కూడా జాబితాలో చేర్చినట్టు పేర్కొంది. కానీ ఈ వాదన సత్యదూరం. ఎందుకంటే ముసాయిదా కన్నా 17.87 లక్షల మంది ఓటర్లు పెరిగినా వీరిలో 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం-6ను సమర్పించినవారే. పెరిగినదాంట్లో 93 శాతం మంది యువ ఓటర్లు. కనుక తొలి ముసాయిదాలో తొలగించిన 65.63 లక్షల ఓటర్లలో నవీకరించినా లేక సుప్రీం చెప్పాక అంగీకరించిన ఆధారాలతో చేర్చినవి అనుకున్నా అవి కేవలం ఒక లక్షకు అటు ఇటు మాత్రమే వుంటాయి. ఇదీ ఇసి నిర్వాకం.

సర్ పేరిట ప్రజల హక్కులను హరించొద్దని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నవీకరించాలని ఇసిని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించడం స్వాగతించదగినది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం. సర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, ఎన్‌ఆర్‌ఐ కేరళీయ ఓటర్ల హక్కును సర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో సర్ చేపట్టాలనే ఇసి ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదన్న విమర్శ సహేతుకమే! ఇసి నిర్ణయం జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి)ను అమలు చేయడానికి పరోక్ష మార్గమంటూ తీర్మానం ఆందోళన వ్యక్తం చేయడం సబబైనది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో.. అవి పూర్తయ్యేంత వరకు సర్‌ను వాయిదా వేయాలన్న డిమాండ్ శత శాతం సమర్థనీయం. సర్ రాజ్యాంగ చెల్లుబాటు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నప్పటికీ.. ఎన్నికలు సమీపిస్తున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో దాన్ని అమలు చేయడంపట్ల ఇసి చూపుతున్న ఆతృత అమాయకపు చర్యగా అనుకోరాదు. పౌరసత్వ సవరణ చట్టాన్ని పునరుద్ధరింపచేసేందుకు వినియోగించే సెక్షన్లను సర్‌లో వినియోగించడం, పౌరసత్వాన్ని మత ఆధారితంగా చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పెద్ద సవాలుగా భావించవలసి వుంటుంది. 1987 తర్వాత జన్మించిన వ్యక్తులు వారి తల్లిదండ్రుల్లో ఎవరికైనా పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలనే షరతు వయోజన ఓటు హక్కును విస్మరిస్తుంది. 2003 తర్వాత జన్మించిన వ్యక్తులు ఇద్దరు తల్లిదండ్రుల పౌరసత్వ ఆధారాలను సమర్పించాలి. సుప్రీంకోర్టు గట్టిగా ఆదేశించిన తరువాత మాత్రమే ఆధార్ కార్డును ప్రాతిపదికగా అంగీకరించిందంటే ఓటర్లను జాబితాలకు దూరం చేయడానికి ఇసి ఎంతలా యత్నిస్తుందో విదితమవుతోంది. రికార్డులను రూపొందించలేకపోయారనే సాకుతో ఓటర్ల జాబితా నుండి వ్యక్తులను మినహాయించడం రాజ్యాంగం హామీ ఇచ్చిన వయోజన ఓటు హక్కును తిరస్కరించడమే. అక్టోబర్ 7వ తేదీ నుండి జరగనున్న సుప్రీంకోర్టులో తుది వాదనల అనంతరం సర్ చట్టబద్ధత విషయం తేలనుంది. ప్రస్తుతం సాగుతున్న ఎన్నికల కమిషన్ బీహార్ సందర్శన తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని వార్తలొస్తున్నాయి. ఈ ఉత్కంఠకు ఎలా తెర పడుతుందో మరి!

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం





నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన కొండ యాదయ్య గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన., ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీ వేముల పుష్పక్క గారు

## ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్



మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఃఖఔజీ), తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఃఖఔజీఖీ) సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్–ఏ–ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రెడిటేషన్ కార్డుల జారీలో కానీ, అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఃబఃఖ కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి. యాదగిరి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగారి కిరణ్, ఃఖజీ అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, షౌకత్ హమీద్, చిన్న, మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, హరి, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్ లతో పాటు సుమారు 150 మంది ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఉగాది వేడుకలకు సీఎం





శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఆహ్వానంపలికిన మంత్రి శ్రీమతి కొండాసురేఖగారు
ఈనెల 19న ఉగాది సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించనున్నశ్రీ పరాభవ నామ ఉగాది సంవత్సర వేడుకలకు సహచర మంత్రి
శ్రీ జూపల్లి కృష్ణారావుగారు మరియు వేద పండితులతో కలిసి ముఖ్యమంత్రి
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి
శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి ఆహ్వానించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి కొండా సురేఖ గారు..!!

## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు...!!

సీత రామచంద్రస్వామి మహోత్సవానికి హాజరు..!!
రూ. 100 కోట్లతో రామాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన...!!
ఆలయ అభివృద్ధికి మొత్తం రూ. 300 కోట్లు కేటాయింపు..!!
భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు...!!
శ్రీమతి కొండా సురేఖ గారు
అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు














తెలంగాణ ఉద్యమకారుడు దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ గారి ఇంటిపై బీజేపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం బండి సంజయ్ పూర్తి బాధ్యత వహించాలి.



బండి సంజయ్ దళిత సమాజానికి తక్షణమే బేషరతుగా క్షేమపన చెప్పాలి

నిన్న గాంధీ భవన్లో మందుల సామేల్ గారు గత సభలో బ్రాహ్మణుల మీద చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వడం జరిగింది. వ్యాఖ్యలకు విచారణ తెలిపి హుందాతనం ప్రదర్శించిన ఎమ్మెల్యే గారి మీద.... నేడు బిజెపి నాయకులు దాడికి పాల్పడడం సిగ్గుచేటు

దళిత సమాజాన్ని చూస్తే బిజెపి ఓర్వదని మరొకసారి నిరూపితమైంది

బండి సంజయ్ ...యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పి తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తున్నా

చిప్పలపల్లి మధు కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కోశాధికారి.

# దళిత మ్మెల్యే కు రక్షణ లేదని ఆందోళన

అన్వేషనేత్రం ప్రతినిధి




దళిత మాదిగ సామాజిక వర్గం కు చెందిన కాంగ్రెస్ మ్మెల్యే మందుల సామెల్ ఇంటి పైన దాడి చేయించిన బీజేపీ మంత్రి బండి సంజయ్.. కాషాయ కూటమి సంస్థల నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలనీ దళిత బహుజన పార్టీ (ఐదీూ) జాతీయ అధ్యక్షులు ఓ సుప్రీమ్ కోర్ట్ అడ్వాకేట్, వడ్లమూరి. కృష్ణ స్వరూప్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు ఒక దళిత మ్మెల్యే ఇంటి మీద కు దాడిచేసిన ఘటనకు రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బాధ్యత వహించాలని.. డిమాండ్ చేసారు. దళిత మ్మెల్యే కు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేసారు. దళిత ప్రజాప్రతినిధుల ఇళ్ల మీద దాడిచేస్తున్న హిందూ మత సంస్థలకు చెందిన గుండాలు ను తరిమి కొట్టాలని దళిత. క్రిస్టియన్. మాదిగ సామాజిక వర్గంనకు కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. మాదిగ సామాజిక వర్గం మ్మెల్యే పైన దాడి జరిగితే.. వీఱూ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు...







# బిల్లులు చెల్లించి చిన్న పత్రికలను ఆదుకోండి





## బిల్లులు చెల్లించి చిన్న పత్రికలను ఆదుకోండి -ఆర్థిక మంత్రికి టీయుడబ్ల్యూజే వినతి

హైదరాబాద్:మార్చి17

అన్వేషనేత్రం ప్రతినిధి

చిన్న, మధ్యతరగతి పత్రికలకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ కోరారు. మంగళవారం రోజు శాసన సభలోని ఛాంబర్ లో టీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దాదాపు రెండేళ్లుగా చిన్న, మధ్యతరగతి పత్రికలకు బిల్లులు చెల్లించక పోవడంతో పడరాని తిప్పలు పడుతున్నారని, కనీసం కుటుంబంతో ఆనందంగా పండగ కూడా జరుపుకోలేని పరిస్థితిని అనుభవిస్తున్నారని విరాహత్ అలీ మంత్రి దృష్టికి తెచ్చారు. ఒక్క పెద్ద పత్రికకు చెల్లించే బిల్లుతో, వందలాది చిన్న, మధ్యతరగతి పత్రికలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల ఫైలును వెంటనే క్లియర్ చేయాలని ఆయన కోరగా, భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

# వేల మంది పోటీపడ్డ దేవుడు మీకే అవకాశం ఇచ్చారు దానిని సద్వినియోగపరచుకోండి

చౌటుప్పల్....అన్వేషనేత్రం ప్రతినిధి

మహిళా అంటే ఆదిపరాశక్తి చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికైన మహిళ కౌన్సిలర్లు ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ ఎటువంటి సమస్య లేకుండా అభివృద్ధి చేయాలి ....... కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి గారు

వేసవి ముంచుకొస్తోంది చౌటుప్పల్ పట్టణంలో తాగునీటి ఎద్దటి లేకుండా చూసుకోవాలి నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సూచన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ని చైర్మన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్











మొగదాల పావని రమేష్ గారి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి దంపతులకు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు పండితులు, పాలకవర్గం సభ్యులు.. అనంతరం ఛాంబర్ లో చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ గారి ని కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించి ఆశీర్వదించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి గారు... ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి గారు అందరిని అభినందిస్తూ ఎన్నికల సమయంలో రాజగోపాల్ రెడ్డి గారు పడిన కష్టాన్ని వివరిస్తూ... చౌటుప్పల్ మున్సిపాలిటీలో చాలామంది మహిళలు గెలిచారని మహిళా అంటే ఆదిపరాశక్తి అని అత్యంత శక్తివంతురాలని ఆ శక్తి తో ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లో వున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసి చూపించాలన్నారు.. వేలమంది పోటీపడితే మీకు మాత్రమే దేవుడు అవకాశాన్ని కల్పించాడని అవకాశాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ సభ్యులుగా పరుచుకోవాలని సూచించారు.... వేసవి ముంచుకొస్తున్న తరుణంలో చౌటుప్పల్ పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పాలకవర్గాన్ని సూచించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు... అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5336 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు...

# విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ

నకిరేకల్ పట్టణం : అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామకృష్ణ మాత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసిన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీ వేముల పుష్పక్క గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య అనేది ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం కలిగిస్తాయని పేర్కొన్నారు. సైకిళ్ల ద్వారా విద్యార్థులు పాఠశాలకు సులభంగా చేరుకుని తమ విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సేవా సంస్థ ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.












పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గిరిజన సీనియర్ నాయకులు డోర్నకల్ మీూా ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ ఐతీ.జాటోతు రామచంద్రనాయక్ గారి అన్నయ్య జాటోత్ నెహ్రు నాయక్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు సుమారుగా 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన మనసున్న మహారాజు పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అంటే నేనున్నా అని అన్ని వర్గాల ఆశ జ్యోతి మచ్చ లేని నాయకులు జాటోత్ ఫ్యామిలీ ని ఈరోజు రాష్ట్రము లో పేరు ప్రాక్యతలు సంపాదించినా గొప్ప మనసున్న మహారాజు నెహ్రు నాయక్ గారు నెహ్రు నాయక్ అంటే ఒక నమ్మకం వ్యక్తి కాదు శక్తి

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారి ఇంటి మీద మతోన్మాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఎన్నిక సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గారు మాట్లాడుతూ బ్రాహ్మణులు చదువుతున్న ఆశీర్వాద శ్లోకము మనువాద శ్లోకములు, ఆ శ్లోకములో మమ్ములను కించపరిచే విధంగా ఉన్నాయో లేదా దీవించే విధంగా ఉన్నాయో ఆ శ్లోకములు సంస్కృతంలో ఉండడం వలన మాకు అర్థం కావడం లేదని అన్నారు. అందుకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు కల్పించుకొని హిందువులను బ్రాహ్మణులను






దూషించాడని దళిత ఎమ్మెల్యే మందుల సామేల్ గారి ఇంటిపై రాళ్లతో, టమాటాలతో, కోడిగుడ్లతో దాడి చేయడం యావత్ తెలంగాణ మాదిగలపై దాడి చేసినట్టుగా భావిస్తున్నామని రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన దళిత ఎమ్మెల్యేను అవమానపరిస్తే రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లుగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ విషయంపై మందుల సామేలు గారు బ్రాహ్మణ సమాజానికి నేను ఉద్దేశపూర్వకంగా అనలేదు నా మాటలు మీకు బాధ అనిపించినట్లయితే నా మాటల్ని వెనక్కి తీసుకుంటున్నాను అని క్షమాపణ కోరారు. అయినా కూడా బండి సంజయ్ గారు కల్పించుకొని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో దాడి చేయించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాము. దానికి నిరసనగా ఈరోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశానుసారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి కూరెల్ల రమేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గారి భూషి మహేష్ గారి అధ్యక్షతన బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య మాదిగ, ఇటిక్యాల శ్రీనివాస్ మాదిగ, చల్లూరి యాదగిరి మాదిగ, కొంపెల్లి భాస్కర్ మాదిగ, బైరపాక సురేష్ మాదిగ, భువనగిరి మండలాధ్యక్షులు ఇటిక్యాల బాలరాజు మాదిగ, ఆలేరు మండల అధ్యక్షులు ముద్దేపాకకృష్ణ మాదిగ, ముదుగుల రామచంద్రు మాదిగ, మోత్కూర్ మండల కన్వీనర్ కూరెళ్ళ సైదులు మాదిగ, మండల కార్యదర్శి పల్లె నవీన్ మాదిగ, మీఖీ మోటకొండూరు మండల ఇంచార్జ్ కొల్లూరి మధు మాదిగ

## శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు





అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు అనగా 17/03/2026 రోజున తొర్రూరు మున్సిపాలిటీ 06 వ వార్డు కౌన్సిలర్ (తొర్రూర్ మాజీ సర్పంచ్) పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అనుమాండ్ల శ్రీనివాస రెడ్డిగారు, బోనగిరి వేణుమాధవ్ గారు మరియు పాల శ్రీనివాస్ గారు తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేసి వారిని శిక్షించాల




అన్వేషనేత్రం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మందుల సామేలు గారి ఇంటిపై బిజెపి ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి చేసినందున తుంగతుర్తి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న. మాదిగ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సామెల్ అన్న ఇంటిపై దాడి చేయించిన బండి సంజయ్ కేంద్ర సహాయక మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రామ్చందర్రావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ నమోదు చేసి వారిని శిక్షించాలని కోరుతూ అదేవిధంగా ఇంటిపై కోడుగుడ్డు టమాటాలు విసిరేసిన గుండాలను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టేట్రాసిక్ని నమోదు చేయాలని మాట్లాడినారు ఎమ్మెల్యే గారికి బండి సంజయ్ రామ్ చందర్రావు క్షమాపణ చెప్పాలి చెప్పకపోతే రేపు రాష్ట్రం వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించినా రు. ఈ కార్యక్రమంలో.. జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కను కు జాన య్య . రాష్ట్ర కార్యదర్శి దంతాల వెంకటయ్య రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరావు భారతీయ కార్యకర్తలు పాల్గొన్నారు




## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్ ఇంటి పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి....పాలడుగు పరశురాం మాదిగ...

### దళితులపై దళిత నాయకులపై దాడులు చేస్తే సహించం..



. సూర్యాపేట టౌన్..అన్వేషనేత్రం ప్రతినిధి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు పరశురాం మాదిగ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ హైదరాబాద్ బోడుప్పల్ లోనే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు అసెంబ్లీకి వెళ్లిన సమయం చూసుకొని బిజెపి బిజెవైఎం కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న ఆడవాళ్లను బయ బ్రాంతులకు గురి చేసినారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి భయభ్రాంతులకు భయపడే జాతి మాదిగ జాతి కాదని హిందూ మతం పేరుతో దళితులపై దాడి చేయడం ఏ గ్రంథంలో ఉన్నదో బండి సంజయ్ తెలపాల్లన్నారు. తెలంగాణలో అధికారం కోసం నీ ఇష్టం వచ్చినట్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలన్నీ రాష్ట్ర మొత్తం ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బిజెపి నాయకులకు దళితులంటే చిన్న చూపని, దళితుల ఎదుగుదల ను ఓర్వలేక పోతున్నారని మశీ డిపడ్డారు. ఈ కార్యక్రమంలో దైద ఉపేందర్ మాదిగ, కోతి నాగయ్య, వ ల్దాస్ జగదీశ్ మాదిగ పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ కార్యక్రమం ధర్నా

అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు బషీర్బాగ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య గారి ఆదేశాల మేరకు నిన్న జరిగినటువంటి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారి ఇంటి పైన బిజెపి ఆర్ఎస్ఎస్ గుండాలు కోడిగుడ్లతో టమాటాలతో రాళ్లతో వారి ఇంటిపై దాడి చేయడం జరిగింది దానికి నిరసనగా ఈరోజు బషీర్బాగ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద బిజెపి పార్టీ ఎంపీ కేంద్ర సహాయక శాఖ మంత్రి గారి దిష్టిబొమ్మ కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బండి సంజయ్ గారు క్షమాపణ చెప్పాలి వారి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



ఇలాంటి మతోన్మాద దాడులు చేస్తే దళిత సంఘాలు దళిత నాయకులు చూస్తూ ఊరుకోరు దళితులు అంటే బండి సంజయ్ గారికి ఇంత చిన్న సూప యావత్ దళిత సమాజానికి బండి సంజయ్ బిజెపి ఎంపీ వెంటనే క్షమాపణ చెప్పాలి ఈ కార్యక్రమంలో యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి గారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంట సుదర్శన్ గారు జాతీయ ప్రధాన కార్యదర్శి బట్టు దాసు రావు గారు జాతీయ కార్యదర్శి జీడి నరసింహ గారు రాష్ట్ర కార్యదర్శి మంద జయన్న గారు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం భీమ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోయిర్ లాజర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవుని నరసింహ రాష్ట్ర కార్యదర్శి శంకర్ బాచుపల్లి యాదయ్య పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు





నిన్న ఎశ్రీఖ మందుల శామ్యూల్ గారి ఇంటి పైన జరిగిన దాడికి నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో దళిత సంఘం నాయకులు ఎజూఎ సిపిఐ నాయకులు పాల్గొన్నారు జై భీమ్ జై జై మాదిగ మీ బోడ అశోక్

## తక్షణమే అరెస్ట్ చేయాలి

అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర అధ్యక్షులు గౌ॥శ్రీ.మేడిపాపన్న మాదిగ గారి నాయకత్వంలో ఎా.దీ.నగర్ చౌరస్తాలోని మహనీయుల సమక్షంలో వీ=ూా ర0గారెడ్డి జిల్లా అధ్యక్షుడు ద్యావని నరసింహ్మా మాదిగ ఆధ్వర్యంలో ధళిత మీూా అయినటువంటి తుంగతుర్తి నియోజకవర్గం మీూా మ0దుల సామేల్ గారి ఇ0టి పై =ూా,నాయకులు,జై భజర0గ్ ధళ్ నాయకులు మరియు దీబీూ నాయకులా0టి మతోన్మాదులు రాళ్ళతో,టమాటాలతో,మరియు కోడిగుడ్ల తో ఇ0టి పై చేసిన దాడిని వీ=ూా తీవ్రంగా ఖండిస్తు0ది.అదేవిధంగా ధాడి చేసిన మతోన్మాదులను తక్షణమే అరెస్ట్ చేయాలని వీ=ూా డిమాండ్ చేస్తుంది.చెయని ఎడల దీబీూ ఆఫీస్ ను,బ0డి స0జయ్ ఇ0టిని మరియు రాష్ట్ర అధ్యక్షులు రామచ0దర్ రావ్ ఇంటిని ముట్టడిస్తామని వీ=ూా నాయకులు డిమాండ్ చేస్తున్నారు.మరియు బ0డి స0జయ్ ని తెలుగు జిల్లాలో కూడా తిరగనియమని వీ=ూా





నాయకులు డిమాండ్ చేస్తున్నారు .కభర్ధార్ బ0డి స0జయ్ కభర్ధార్!
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీ=ూా నాయకులు:
1)జీడి నర్సి0హ్మ మాదిగ-జాతీయ కార్యదర్శి వీ=ూా
2)మ0ద జయన్న మాదిగ-రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీ=ూా
3)రమణమ్మ మాదిగ-రాష్ట్ర కార్యదర్శి-వీ=ూా
4)ద్యావని నరసింహ్మా మాదిగ-ర0గారెడ్డి జిల్లా అధ్యక్షుడు వీ=ూా
5)అ0జన్న మాదిగ-జిల్లా ప్రధాన కార్యదర్శి-వీ=ూా
6)కొమ్ము బాబు మాదిగ-జిల్లా కార్యదర్శి వీ=ూా
7)రాణీ సీనియర్ నాయకురాలు
8)జైపాల్ మాదిగ
9)బా.లక్ష్మణ్ మాదిగ-జిల్లా కార్యదర్శి
10) జిల్లా ముత్యాలు మాదగ మొదలైన వారు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# గేల్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు కొడతా

## రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ

క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే మార్మోగిపోతుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో అత్యంత పిన్న వయస్కుడిగా ఐపీఎల్ లోకి అడుగుపెట్టిన ఈ బీహార్ బుడ్డోడు, ఇప్పటికే తన విధ్వంసకర బ్యాటింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. తాజాగా బీసీసీఐ నిర్వహించిన నమన్ అవార్డ్స్ వేడుకలో వైభవ్ సూర్యవంశీ ఒక సంచలన ప్రకటన చేశాడు. ఐపీఎల్ లో 13 ఏళ్లుగా ఎవరికీ సాధ్యం కాని క్రిస్ గేల్ 175 పరుగుల రికార్డును తాను ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో బద్ధలు కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. గత ఏడాది ఐపీఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ, అదే ఊపును 2026 అండర్-19 వరల్డ్ కప్ లోనూ కొనసాగించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి భారత్ కు ఆరోసారి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే మ్యాజిక్ ను ఐపీఎల్ స్టేజ్ పై రిపీట్ చేయాలని వైభవ్ భావిస్తున్నాడు. ఆరు సిక్సర్లు కొట్టడం లేదా ఫాస్టెస్ట్ సెంచరీ చేయడం కంటే, గేల్ నెలకొల్పిన అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించడమే తన ప్రధాన లక్ష్యమని ఈ యువ సెన్సేషన్ స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ తన ఖాతాలో ఇప్పటికే అనేక అరుదైన రికార్డులను వేసుకున్నాడు. ఐపీఎల్ లో సెంచరీ బాదిన అతి పిన్న వయస్కుడిగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన యువకుడిగా అతను చరిత్ర సృష్టించాడు. 2013లో పూణే వారియర్స్ పై క్రిస్ గేల్ చిన్నస్వామి స్టేడియంలో చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయలేకపోయారు. కానీ, వైభవ్ క్రీజులో ఉంటే ఆ రికార్డు ప్రమాదంలో ఉన్నట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ తరపున మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ లో వైభవ్ తన ఐపీఎల్ 2026 ప్రయాణాన్ని ప్రారంభించనున్నాడు.

# ఈసారి కూడా చెన్నై సూపర్‌కింగ్స్ ట్రోఫీ గెలవదు

## భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఇటీవలే ఘనంగా ముగిసింది. వరుసగా రెండోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పుడు మరోసారి క్రికెట్ అభిమానులను రంజింపజేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ సిద్ధమవుతుంది. ఈ ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నీ ప్రారంభం ముందే మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి కూడా కప్ గెలిచే సూచనలు లేవని వెల్లడించాడు. ఇంతకీ అతనెవరో తెలుసా? మార్చి 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. గత సీజన్‌లో విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ జట్టు మరోసారి తమ సత్తా చాటాలని కృషి చేస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నా ఈసారి కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరడం కష్టమని అభిప్రాయపడ్డాడు.



# క్రికెట్‌ని వీడియో గేమ్‌లా ఆడుతున్నాడు

తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్స్‌కి చుక్కలు చూపిస్తున్న వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల జరిగిన ఖ-19 ప్రపంచ కప్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో భారత్ కప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపోతే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజు శాంసన్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన సంభాషణను గుర్తు చేశాడు. మ్యాచ్‌కు ముందు రాహుల్ వైభవ్‌ని గదికి పిలిచి ఈరోజు నీ గేమ్ ప్లాన్ ఏంటి అని అడగగా.. "సర్.. ఏం ప్రత్యేక ప్లాన్ లేదు. నా ఆటనే ఆడతానని.. మొదటి బంతి నా జోన్‌లో వస్తే గాల్లోకి పంపేస్తానని చెప్పాడని.. చివరకు అదే చేసి చూపించాడన్నాడు. ఆ మాటలు చెప్పినట్టుగానే వైభవ్ గ్రౌండ్‌లో ఆడాడని.. అతను క్రికెట్ ఆడుతున్న విధానం "ఒక వీడియో గేమ్" లాగా ఉంటుందని సంజు శాంసన్ అన్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్



# ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అరుదైన సంఘటన

## ఆస్కార్ అవార్డును సమానంగా గెలుచుకున్న రెండు సినిమాలు

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ చోటు చేసుకుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఒకే విభాగంలో రెండు సినిమాలు సమానంగా నిలిచి ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాయి. దీంతో డాల్బీ థియేటర్‌లో జరిగిన వేడుకలో ఈ సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం' కేటగిరీలో 'ది సింగర్స్' మరియు 'టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ అవార్డును ప్రకటించడానికి ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని స్టేజ్‌పైకి వచ్చారు. అయితే ఎన్వలప్ తెరిచిన తర్వాత కొద్దిసేపు ఏమీ చెప్పకుండా ఉండడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆయన ఈ కేటగిరీ టై అయిందని, ఇద్దరు విజేతలు అవార్డును గెలుచుకున్నారని ప్రకటించారు. దీంతో డాల్బీ థియేటర్ మొత్తం చప్పట్లతో మార్మోగిపోయింది. ఆస్కార్ చరిత్రలో ఇలా ఒకే విభాగంలో ఇద్దరు విజేతలు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం. అంతేకాకుండా 2012 తర్వాత మళ్లీ ఈ తరహా టై నమోదు కావడం ఇదే మొదటిసారి. అవార్డు ప్రకటించిన తర్వాత కుమాయిల్ నంజియాని సరదాగా స్పందిస్తూ, షార్ట్ ఫిలిం అవార్డు ఇవ్వడానికి ఇప్పుడు రెట్టింపు సమయం పడుతుంది అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి.

## ఆస్కార్‌లు పండించిన మూవీ ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు.




విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434